గొర్రెల పంపిణీ చేపట్టాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 13: రెండో విడుత గొర్రెల పంపిణీ చేపట్టాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా 2683 మంది లబ్ధిదారులు ఒక్కొక్కరూ రూ. 43750 చొప్పున డీడీ కట్టి ఎనిమిది నెలలుగా ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రెండో విడుత గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు.

విటమిన్ ఏ ద్రావణం పంపిణీ

జమ్మికుంట, ఫిబ్రవరి13: వావిలాల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా పర్యవేక్షణలో పీహెచ్‌సీ పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం 9 నెలల నుంచి 5 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేశారు. ఎంపీపీ మమత, సీహెచ్‌వో శంకర్‌రెడ్డి, ఆరోగ్య ఉప కేంద్రాల సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

గంగాధర, ఫిబ్రవరి 13 : గట్టుభూత్కూర్‌కు చెందిన బొల్లబత్తిని ఐలయ్య ఇటీవల మృతి చెందగా, మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి పరామర్శించారు. కొత్త జయపాల్ రెడ్డి మిత్రమండలి తరపున రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాగా, ఆర్థిక సాయం అందజేసిన విజేందర్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రతి కంటం నికిలేశ్వర్‌రాజు S/o. రామచంద్ర R/o. రాజరాజేశ్వరనగర్ బొమ్మకల్, కరీంనగర్ గారు జ్యాజి నాగరాని W/o. మురీందర్ R/o. అశోక్‌నగర్, కరీంనగర్ గారి నుండి కరీంనగర్ లోని బొమ్మకల్‌లో శ్రీరాజారాజేశ్వర నగర్ నందు సర్వేనెం. 126, ప్లాటు నెం. 49, విస్తీర్ణం 133.33 చ.గ.లలో గల ఇల్లు నెం. 10-96/9/H/5 గల దానిని కొనుగోలు చేయుటకు లోను నిమిత్తము నాక్లయింటు LIC HOUSING FINANCE LTD కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ జ్యాజి నాగరాని గారు ఇట్టి ఇంటిని M/s. శ్రీ లక్ష్మీనర్సింహా కన్‌స్ట్రక్షన్ దీనికి ప్రాతినిత్యం వహించిన మాచర్ల సత్యనారాయణ S/o. నర్సయ్య గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 6540/2018 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటుకు సంబంధించిన ఒరిజినల్ లీంకు డాక్యుమెంట్లు రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.6967/1998 మరియు రిజిష్టర్డ్ గిఫ్టుడీడ్ నెం. 783/1999 పోయినవని జ్యాజి నాగరాని గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై లేదా ప్రాపర్టీ పై ఎవరైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని మంజూరు విషయంలో LIC హౌజింగ్ ఫైనాన్స్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సాన చంద్రమోహన్
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

WANTED

jobs Apply Now

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

BUILDING FOR SALE

★గోదావరిఖని జిఎం కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న డబుల్ బెడ్ రూం గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు, ఇంటి ఓనర్ సెల్ : 7383437307
NTK-317412

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-317236

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సభకు తరలివెళ్తున్న మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

సభకు వెళ్తున్న కరీంనగర్ రూరల్ మండల బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండకు తరలిన గులాబీ దండు

కార్పొరేషన్/కరీంనగర్ రూరల్/కొత్తపల్లి, ఫిబ్రవరి 13: నల్లగొండలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు కరీంనగర్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లాయి. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయం, నగరంలోని అన్ని డివిజన్లతో పాటు కొత్తపల్లి పట్టణం, మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్, కార్పొరేటర్లు, తదితరులున్నారు. కరీంనగర్ రూరల్ మండలం నుంచి శ్రీనివాస్, లక్ష్మయ్య, భద్రయ్య, రవివర్మ, రాము, మునీందర్, కొమురయ్య, లింగారెడ్డి, తిరుపతి, అంజిరెడ్డి, తిరుపతి, తదితరులు బస్సుల్లో బయలు దేరి వెళ్లారు.

కరీంనగర్ రూరల్ మండలం నుంచి...

కొత్తపల్లి మండలం చింతకుంట నుంచి...

తక్కువ బరువు ఉన్న పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి

గన్నేరువరం, ఫిబ్రవరి 13 : తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇస్రాత్ సుల్తానా అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. మంగళవారం చొక్కారావుపల్లి, గన్నేరువరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తు పరిశీలించారు. విటమిన్ ఏ ద్రావణాన్ని పిల్లలకు అందించారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, అలాగే గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన జాగ్రత్తలు వివరించాలని సూచించారు. ఏఎన్ఎం రాధ, అంగన్‌వాడీ టీచర్లు శారద, రేణుక పాల్గొన్నారు.

పిల్లలకు విటమిన్ ఏ ద్రావణాన్ని పంపిణీ చేస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

అర్చక సంఘం కార్యవర్గం

గంగాధర, ఫిబ్రవరి 13 : ధూపదీప నైవేద్య అర్చక సంఘం గంగాధర మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యాంసుందర్, గౌరవాధ్యక్షుడిగా మంగయ్య, ప్రధాన కార్యదర్శిగా హరికిషన్, కోశాధికారిగా సుదర్శనం కిశోర్, ఉపాధ్యక్షుడిగా శ్రీపతి మార్కండేశ్వర్ ఎన్నికయ్యారు.

కక్ష సాధింపు చర్యలను తిప్పికొడతాం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

- అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం
- బ్లాక్‌మేయిల్ రాజకీయాలు తగవు
- మున్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, ఫిబ్రవరి13: అధికార పార్టీ కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుని కక్ష సాధించాలనుకునే వారి చర్యలను చూస్తూ ఊరుకోమని, వాటిని దీటుగా తిప్పికొడతామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు హెచ్చరించారు. మున్సిపల్‌లో అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని, ఎక్కడ కూడా అవినీతికి ఆస్కారం లేకుండా ముందుకు సాగుతున్నానని స్పష్టం చేశారు. మున్సిపల్ అవిశ్వాసం సందర్భంగా పలువురు రెబల్ కౌన్సిలర్లు తనను బ్లాక్‌మేయిల్ చేశారని, రూ.5 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. క్యాంపు రాజకీయాల్లో తనకు సమాచారం కూడా ఇచ్చారని, కౌన్సిలర్లు మాట్లాడిన మాటలు వాయిస్ రికార్డుగా ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా తీసుకున్న రూ.5లక్షలకు సాక్ష్యం కూడా ఉందన్నారు. ఇటీవల ఓ ఫంక్షన్‌లో కౌన్సిలర్ రాజ్‌కుమార్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని, చైర్మన్ అనే మర్యాద లేకుండా తిట్టాడని చెప్పారు. రాత్రి పొద్దుపోయాక తనపై దాడులు చేసేందుకు పలువురితో వచ్చిన దృశ్యాలు సీసీ ఫుటేజీలో ఉన్నాయని తెలిపారు. వీటన్నింటినీ పోలీసులకు అందజేస్తానని చెప్పారు. అధికారంలో ఉన్నామని రెచ్చిపోతే ఊరుకునేది లేదని, ప్రజల్లో తేల్చుకుందామన్నారు. ఇక భూకబ్జాలు, అధికారులను బ్లాక్ మేయిల్ చేయడం, ప్రభుత్వ భూములను పట్టా చేయించుకోవడం.. కౌన్సిలర్లను తప్పుదోవ పట్టించడం.. హత్యారాజకీయాలు చేసే వ్యక్తులెవరో ప్రజలందరికీ తెలుసని, దమ్ముంటే అవినీతిని బయటకు తీయాలని డిమాండ్ చేశారు. రాజ్‌కుమార్, మల్లయ్య చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. అలాగే రూ.5 లక్షలు తీసుకొని తనను మోసం చేశారని, రాజ్‌కుమార్‌పై ఎస్ఐ రాజేశ్‌కు చైర్మన్ ఫిర్యాదు చేశారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు రమేశ్, భాస్కర్, శ్రీనివాస్, సదానందం, నరేశ్, నాయకులు శివశంకర్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

హుజూరాబాద్‌టౌన్: సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రవి, తదితరులు

హుజూరాబాద్‌టౌన్/ శంకరపట్నం, ఫిబ్రవరి13: ఈ నెల 16న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను హుజూరాబాద్‌లో పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) జిల్లా అధ్యక్షుడు పున్నం రవి, సీఐటీయూ జిల్లా నాయకుడు కదిరె రమేశ్‌తో కలిసి ఆవిష్కరించారు. శంకరపట్నంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిట్టల సమ్మయ్య, నాయకులు తహసీల్దార్ అనుపమరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల వారు మాట్లాడారు. కార్మికులు, హమాలీలు, మధ్యాహ్న భోజన, భవన నిర్మాణ, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, ఆటో యూనియన్, రైతు కూలీలు, కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమాల్లో ట్రాలీ అడ్డా అధ్యక్షుడు సంపత్, ఉపాధ్యక్షులు సంజీవ్, రమేశ్, ఎండీ హుస్సేన్, ఎండీ జాఫర్, సమ్మయ్య, రాధాకృష్ణ, ఐలయ్య, శంకరపట్నంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు సదానందం, ఆటో యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 13: ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. మోదీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, వ్యవసాయ, కార్మిక వ్యతిరేక విధానాలను అలంబిస్తున్నదని ఆరోపించారు.

ఎస్ఎస్‌సీ అంతర్గత మార్కుల పరిశీలన

చొప్పదండి: పదో తరగతి అంతర్గత మార్కులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

రామడుగు (చొప్పదండి)/మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 13: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను ఉపాధ్యాయ బృందాలు పరిశీలించాయి. మంగళవారం రామడుగు మండలంలోని గోపాల్‌రావుపేటలోని ఉన్నత పాఠశాల, అల్ఫోర్స్ శ్రీ ప్రగతి, అక్షర పాఠశాల, గుండి ఉన్నత పాఠశాల, వెలిచాల శ్రీ సరస్వతీ పాఠశాలలను నాలుగు బృందాలు, మానకొండూర్ మండలం శ్రీనివాస్‌నగర్‌లోని కేజీబీవీని ఒక బృందం సందర్శించాయి. టీం లీడర్లుగా పద్మజ, రంగనాథ శర్మ , పద్మ, రాజమౌళి, రాపెల్లి శ్రీనివాస్ వ్యవహరించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐ బదిలీ

హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి13: హుజూరాబాద్ ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న జీ దుర్గాభవాని హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్‌కు అధికారులు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో సీఐగా పనిచేస్తున్న శ్రీనివాసులును హుజూరాబాద్‌కు అధికారులు బదిలీ చేశారు.

కనుల పండువగా రథోత్సవం

వీణవంక, ఫిబ్రవరి 13: మామిడాలపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవం కనుల పండువగా జరిగింది. ముందుగా మయూరగిరి పీఠాధిపతి, శతాధిక ప్రతిష్ఠాపనాచార్యుడు నమిలికొండ రమణాచార్య స్వామి ఆధ్వర్యంలో సుదర్శనయజ్ఞం, బలిహరణం, తదితర పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. భక్తులకు దాతల సహకారంతో మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మూల రజిత-పుల్లారెడ్డి, ఆలయ అధ్యక్షుడు దాచేపల్లి సత్యనారాయణ, అర్చకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన ట్రాన్స్‌జెండర్

వీణవంక, ఫిబ్రవరి 13 : హిమ్మత్‌నగర్‌కు చెందిన దుకిరె రాజు కూలి పనిచేస్తూ భార్య, ఇద్దరు పిల్లల్ని సాకేవాడు. రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయం తెలిసిన ఘన్ముక్ల గ్రామానికి చెందిన ట్రాన్స్‌జెండర్ గాజుల హరిత చలించిపోయింది. బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. ₹5 వేల ఆర్థిక సాయం అందించి, మానవత్వం చాటుకున్నది.

రాజు కుటుంబానికి నగదు అందజేస్తున్న ట్రాన్స్‌జెండర్ గాజుల హరిత

కెమిస్ట్రీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: ఎమ్మెస్సీ కెమిస్ట్రీతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని శాతవాహన విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కే రాజు తెలిపారు. మంగళవారం సింగాపూర్ గ్రామంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీజీలో రసాయన శాస్త్రంపై పట్టు సాధించిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఆసక్తితో చదివితే కెమిస్ట్రీ చాలా సులభంగా అర్థమవుతుందని తెలిపారు. రసాయన శాస్త్రంలో విశేషంగా పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్తల గురించి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం ప్రొఫెసర్ కే రాజును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీఎన్ హనుమకుమార్, అధ్యాపకుడు తిరుపతి, విద్యార్థులు సత్కరించారు.

పరీక్ష సామగ్రి అందజేత

హౌసింగ్‌బోర్డు కాలనీ, ఫిబ్రవరి 13: నగరంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు సాగర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని స్వరూపారాణి, సభ్యులు స్వర్ణలత, శ్రీముఖి, శ్రీనయన్, మన్‌సాయి, సాత్విక్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

రాంనగర్, ఫిబ్రవరి 13: నగరంలోని గౌతమినగర్‌కు చెందిన చంద్రయ్య (46) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రయ్య శ్మశాన వాటికలో దహన సంస్కారాలు చేసే కూలీగా పని చేస్తున్నాడు. ఏడాదిగా కడుపునొప్పితో బాధపడుతుండగా, చికిత్స చేయించుకున్నా తగ్గలేదు. ఈ క్రమంలో సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే సమయంలో ఇంటికి వచ్చిన అతడి భార్య రజిత వెంటనే అప్రమత్తమై స్థానికుల సహాయంతో కిందికి దించి దవాఖానకు తరలించారు. చంద్రయ్యను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులకు సమాచారం అందించడంతో పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు సీఐ సరిలాల్ తెలిపారు.

15న శ్రీచైతన్య డిఫెన్స్‌లో వైద్య శిబిరం

తిమ్మాపూర్, ఫిబ్రవరి13: ఎల్ఎండీ కాలనీలోని శ్రీచైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అగ్నిపథ్ ఆర్మీ అభ్యర్థులకు ఈ నెల 15న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు పల్లె శ్యాంసుందర్ రెడ్డి, లెంకల మహిపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఫెన్స్ పారా మిలిటరీ బలగాల్లో చేరాలనుకునే అభ్యర్థులకు శిబిరంలో వైద్యులు 18 రకాల పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాల్గొని, ఫిట్ అయిన వంద మందికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

నీటి యాజమాన్యంపై శిక్షణ

విద్యానగర్, ఫిబ్రవరి 13: కొత్తపల్లిలోని రైతు వేదికలో మంగళవారం వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏఈవోలకు నీటి యాజమాన్య-సంరక్షణపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారి ప్రియదర్శిని హాజరై పలు సూచనలు చేశారు. అనంతరం ఏఈవోలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఛత్రునాయక్, వెంకటేశ్వర్‌రావు, సహాయ వ్యవసాయ సంచాలకులు సునీల్, అంజనీ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

హుజూరాబాద్ రూరల్, ఫిబ్రవరి 13: పట్టణ సమీపంలోని పరకాల క్రాస్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎలిమి పవన్(25) చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన పవన్ సోమవారం రాత్రి పరకాల క్రాస్ వద్ద బస్సు దిగి తన గ్రామం అయిన పెంచికలపేట గ్రామానికి కాలినడకన బయలుదేరాడు. అదే సమయంలో కరీంనగర్ నుంచి వరంగల్ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వరంగల్ జిల్లా దేశాయిపేట గ్రామానికి చెందిన కోరే రమేశ్ బాబు.. పవన్‌ను వెనుక నుంచి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో పవన్‌కు తీవ్ర గాయాలు కాగా, వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఏఎస్ఐ రాంమూర్తి పేర్కొన్నారు.

ఎంపీడీవోల బాధ్యతల స్వీకరణ

చిగురుమామిడి/ గన్నేరువరం/ గంగాధర/ మానకొండూర్/ సైదాపూర్/కరీంనగర్ రూరల్/కొత్తపల్లి, ఫిబ్రవరి 13: జిల్లాలోని వివిధ మండలాల్లో నూతన ఎంపీడీవోలు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చిగురుమామిడి ఎంపీడీవోగా మధుసూదన్, గన్నేరువరం ఎంపీడీవోగా శంకర్, గంగాధర ఎంపీడీవోగా రాము, మానకొండూర్ ఎంపీడీవోగా నర్సయ్య, సైదాపూర్ ఎంపీడీవోగా యాదగిరి, కరీంనగర్ రూరల్ మండల ఎంపీడీవోగా సంజీవరావు, కొత్తపల్లి ఎంపీడీవోగా ప్రభు బాధ్యతలు స్వీకరించగా, వారికి అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపీడీవోలు మాట్లాడుతూ, మండల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మండల పరిషత్ సూపరింటెండెంట్లు ఖాజామొయినుద్దీన్, సంపత్‌కుమార్, ఎంపీవోలు శ్రవణ్ కుమార్, జనార్దన్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, జగన్‌మోహన్‌రెడ్డి, ఆయా మండల పరిషత్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్

కొత్తపల్లి, ఫిబ్రవరి 13: ఒకినొవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో వేదం పాఠశాల విద్యార్థులు సత్తాచాటి పలు పతకాలను కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులతో పాటు శిక్షణ ఇచ్చిన తిరుపతిని కరస్పాండెంట్ అభినందించారు.

దుస్తులు, పరీక్ష సామగ్రి పంపిణీ

విద్యానగర్, ఫిబ్రవరి 13 : నగరంలోని అంధుల పాఠశాల విద్యార్థులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటుండగా, వారికి భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. అలాగే, బధిరుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు అక్కినపల్లి నాగరాజు, శివ జ్యోతి, సతీశ్‌బాబు, దొంతుల స్వాతి-రామకృష్ణ, ప్రధానోపాధ్యాయినులు నర్మద, నాగలక్ష్మి, ఉపాధ్యాయులు రమేశ్, భాస్కర్, పద్మ, సరళ, తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క జాతర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ విజయ, తదితరులు

ఇల్లందకుంట, ఫిబ్రవరి 13: మల్యాల గ్రామంలో ఈ నెల 21 నుంచి జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర పోస్టర్‌ను జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ మంగళవారం ఆవిష్కరించారు. జాతర ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఇక్కడ జాతర కమిటీ చైర్మన్ రాజీర్, పీఏసీసీ వైస్ చైర్మన్ వీరస్వామి, జాతర కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

'బిల్లులు చెల్లించకుంటే ఆందోళన'

గంగాధర, ఫిబ్రవరి 13 : గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లును ప్రభుత్వం వెంటనే చెల్లించకుంటే గ్రామ పంచాయతీల ఎదుట ఆందోళన తప్పదని మండల మాజీ సర్పంచులు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. తాము సర్పంచులుగా ఉన్న సమయంలో అధికారుల ఒత్తిడి మేరకు అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనుల చేశామని పేర్కొన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి తమను ఆదుకోవాలని మాజీ సర్పంచులు మేచినేని నవీన్‌రావు, సాగి మహిపాల్‌రావు, కంకణాల విజేందర్‌రెడ్డి. రామిడి సురేందర్, వేముల దామోదర్, మడ్లపెల్లి గంగాధర్ తదితరులు కోరారు.

బస్టాండ్ ఎదుట భక్త